# JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD

**KUKATPALLY: HYDERABAD 500 085, TELANGANA**

ENadu:

## ADMISSION NOTIFICATION

**Full Time M.Tech. Programs (Under Sponsored Category)-2025-26 Dt.10.09.2025**

Eligible candidates can attend Directly Counseling for admission in to Full Time M.Tech. programs under Sponsored Category for the academic year -2025-26 at Office of the Directorate of Admissions, JNTUH, Kukatpally on **18th, 19th and 20th September, 2025 at 10.00 am.** For details of seats in each specialization, eligibility criteria, Sponsorship Certificate Format, Detailed Counseling Schedule and Tuition Fee etc. visit JNTUH website **www.jntuh.ac.in. These candidates are not eligible for hostel admission and scholarship. Sliding will not be permitted for already admitted candidates through TG PGECET-2025. Tuition Fee for Semester Rs.35,000/-.**

DIPR R.O.No. 7865 -PP/CL/ ADVT /1/2025-26 Dt.10-9-2025

**Sd/- REGISTRAR**

## రేపటి నుంచి పార్ట్‌టైం పీహెచ్‌డీ పరీక్షలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో పార్ట్‌టైం పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలు ఈ నెల 12 నుంచి 14 వరకు జరగనున్నాయి. కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) కావడంతో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. వివిధ బ్రాంచుల్లో ప్రవేశాల కోసం 995 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికీ హాల్ టిక్కెట్లు తీసుకోనివారు వర్సిటీ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రవేశాల విభాగం డైరెక్టర్ డాక్టర్ బి.బాలునాయక్ తెలిపారు.

## వర్సిటీల్లోనూ ఎఫ్ఆర్ఎస్ హాజరు

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో ఫేషియల్ రికగ్నిషన్ హాజరును అమలుచేయాలని అధికారులు నిర్ణయించారు. విద్యార్థుల హాజరును మెరుగుపరిచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించనున్న వర్సిటీల వీసీల సమావేశం అనంతరం ఆదేశాలివ్వనున్నారు. 75% హాజరు ఉంటేనే పరీక్షలకు అనుమతిస్తారు. రీయింబర్స్‌మెంట్ వర్తింపజేస్తారు. ఈ విధానాన్ని ఇప్పటికే సర్కారు బడులు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో అమలుచేస్తుండగా, తాజాగా వర్సిటీల్లో అమలు చేయాలని నిర్ణయించారు.

# ఫీజులు, పరీక్షలకు ఎఫ్ఆర్ఎస్‌తో అనుసంధానం

- అన్ని వర్సిటీల్లో విద్యార్థులు, అధ్యాపకులకు అమలు
- రేపు ఉన్నత విద్యామండలిలో వీసీలతో సమావేశం

**నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్**

రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల పరిధిలోని అన్ని కాలేజీల్లోనూ ఫేషియల్ రికగ్నిషన్ హాజరు (ఎఫ్ఆర్ఎస్) విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థులు, అధ్యాపకులతోపాటు బోధనేతర సిబ్బందికి ఈ విధానం అమలు కానుంది. అందులో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో విశ్వవిద్యాలయాల ఉపకులపతుల (వీసీ)తో సమావేశం జరగనుంది. విశ్వవిద్యాలయాలు, అనుబంధ కాలేజీల్లో ఎఫ్ఆర్ఎస్ అమలుపై అందులో చర్చిస్తారు. వంద శాతం అమలయ్యేలా పర్యవేక్షణ ఉండాలని భావిస్తున్నారు. ఎఫ్ఆర్ఎస్‌తో ఫీజు రీయింబర్స్‌మెంట్, ట్యూషన్ ఫీజు విడుదలతోపాటు పరీక్షలకు అనుసంధానం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారు. ప్రస్తుతం విద్యార్థులకు ఉన్న విధానం, సిబ్బంది డాటాబేస్, అపార్, ఏబీసీ, డీజీ లాకర్ వంటి వాటిపైనా చర్చించి నిర్ణయం తీసుకుంటారు. ఈ సమావేశానికి వీసీలు హాజరు కావాలని ఉన్నత విద్యామండలి కార్యాదర్శి శ్రీరాం వెంకటేశ్ కోరారు. ఎఫ్ఆర్ఎస్ విధానం ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న విషయం తెలిసిందే. విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులకు వర్తింపచేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మాత్రం విద్యార్థులకు మాత్రమే ఎఫ్ఆర్ఎస్ అమలవుతున్నది. అధ్యాపకులను ఎఫ్ఆర్ఎస్ మినహాయించడం గమనార్హం.

---


**JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD**
**KUKATPALLY: HYDERABAD 500 085, TELANGANA**

## ADMISSION NOTIFICATION

HINDU

**Full Time M.Tech. Programs (Under Sponsored Category)-2025-26**

**Dt. 10.09.2025**

Eligible candidates can attend Directly Counselling for admission in to Full Time M.Tech. programs under **Sponsored Category** for the academic year-2025-26 at Office of the Directorate of Admissions, JNTUH, Kukatpally on **18th, 19th and 20th September, 2025 at 10.00 am.** For details of seats in each specialization, eligibility criteria, Sponsorship Certificate Format, Detailed Counselling Schedule and Tuition Fee etc. visit JNTUH website **www.jntuh.ac.in. These candidates are not eligible for hostel admission and scholarship. Sliding will not be permitted for already admitted candidates through TG PGECET-2025. Tuition Fee for Semester Rs.35,000/-.**

**DIPR R.O.No.7866-PP/CL/ADVT/1/2025-26 Dt. 10.09.2025** **Sd/- REGISTRAR**